# ప్రభుత్వ డిగ్రీ కళాశాల

సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 17 - Issue. 02 - Spl. Edition - February 2020 - ISSN No. : 2456-4702




# భారతీయ సాహిత్యం - చతుర్విధ పురుషార్థాలు



## అంతర్జాతీయ సదస్సు

తేది : 08-02-2020




ప్రత్యేక సంచిక - ప్రధాన సంపాదకురాలు :

డా॥ ఎస్. బేబిరమణి

శాఖాధిపతి, తెలుగు విభాగం,

ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట,

సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

GOVT. DEGREE COLLEGE
SADASIVPET
జ్ఞానమ్ సదాశివమ్

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల

సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

# భారతీయ సాహిత్యం – చతుర్విధ పురుషార్థాలు

## అంతర్జాతీయ సదస్సు

నిర్వహణ :

తెలుగు విభాగం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

సదాశివపేట, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ.

# విషయసూచిక


1. ప్రబంధ సాహిత్యం - పారమార్థిక ప్రయోజనం - ఆచార్య మసన చెన్నప్ప 14
2. స్వర్గారోహణపర్వమందు నిబిడీకృతమైన ధర్మసూక్ష్మములు - డా॥. యస్. బేబీరమణి 20
3. భాగవత పురాణం - పురుషార్థాలు - డా॥. బాచిమంచి వెంకటేశ్వర్లు 22
4. మహాభారతంలో (ఇతిహాసం) - అర్థిక వ్యవస్థ - బానోత్ వెంకటేశ్వర్లు 26
5. వాల్మీకి రామాయణం ధర్మార్థ యోగములు - బానోతు స్వామి 29
6. కట్టబ్రహ్మన చరిత్ర - ధర్మ నిబద్ధత - బొలుగాని శోభన్ బాబు 32
7. మహాభారతకాలంలో ధర్మము - డా॥. ఏ.వెంకట ప్రసాదు 36
8. భారతంలో ధర్మపరిరక్షణ - ఒక పరిశీలన - డా॥. అల్లంశెట్టి నాగజ్యోతి 38
9. వసిష్ఠ రామ సంవాదము - మోక్ష ప్రదాయకము - డా॥. బి. భవాని 43
10. ధర్మబుద్ధుడు - గుహుడు - డా॥. బి. భీమమ్మ 45
11. అర్థిక దుస్థితికి అద్దంపట్టిన 'మంచి అడుగు' కథ - డా॥. జడా సుబ్బారావు 48
12. మనుచరిత్ర - ధర్మానుశీలనం - డా॥. జంపాల అనూరాధ 51
13. కావ్యం - చతుర్థ పురుషార్థం - డా॥. కాకునూరి సూర్యనారాయణమూర్తి 54
14. నిర్దేశిత జీవన విధులు పురుషార్థాలు - డా॥. కప్పగంతుల మధుసూదన్ 56
15. యయాతి చరిత్ర - ధర్మార్థకామమోక్షాలు - డా॥. ఎన్. దీపిక 65
16. మోక్షానికి భక్తి సోపానం - డా॥. ఎం. పద్మకుమారి 68
17. ప్రబంధ కావ్యాల్లో ప్రతిఫలించిన మోక్ష సాధన - డా॥. వై. శ్రీలత 71
18. గుణనిధి కథ - ధర్మార్థ కామ మోక్షాలు - గొంగులూరి కృష్ణవేణి 75
19. "మూడో పురుషార్థ" యుక్తి శక్తిగా... - డా॥. జె. సీతాపతి రావు 78
20. "జానపద సాహిత్యంలో ధర్మ, అర్థ, కామ మరియు మోక్షాలు - ఖలీమ్ పాషా 83
21. " రామో విగ్రహవాన్ ధర్మః" - కందాళ వనదుర్గా రోహిణి 87
22. "మోహక్షయమే మోక్షము - పురుష ప్రయత్నము అదే ఆనందసూత్రము" - డా॥ యస్.పి. క్రిష్ణవేణి & యస్. శ్రీనివాస్ 92
23. రాజనీతి - రాజధర్మాలు - డా॥ మామిడాల రమేశ్ బాబు 95
24. రామాయణము - ధార్మికాంశాలు - ఎస్. చంద్రశేఖర శర్మ 99
25. జానపద సాహిత్యంలో ధర్మము - యస్. రజిత 101
26. జానపద సాహిత్యం - ధర్మార్థ కామమోక్షాలు - పి. మల్లికార్జున్ 104
27. కె.వరలక్ష్మి గారి 'పక్షులు' కథలో ధర్మార్థాల ప్రాముఖ్యత - పోతురాజు దుర్గాదేవి 106
28. బసవపురాణం - ముగ్ధభక్తి - మోక్షసిద్ధి - ఆర్. మహేందర్ రెడ్డి 108
29. ప్రవరుడు - ధర్మార్థకామమోక్షాలు - డా॥. రాపోలు శ్రీనివాస్ 112

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

# ప్రవరుడు - ధర్మార్థకామమోక్షాలు

- డా॥. రాపోలు శ్రీనివాస్, సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, నల్లగొండ.

ఎనభైనాలుగు లక్షల జీవరాశుల్లో దుర్లభమైనది మానవ జన్మ. ధర్మార్థ కామ మోక్షాలు మానవులు ఆచరించవలసిన చతుర్విధ పురుషార్థాలు. పురుషార్థాలు అంటే వ్యక్తికి 'కావలసినవి'. ధర్మార్థకామమోక్షాలు మానవుడు సాధించాల్సిన లక్ష్యాలని వేదాలలో చెప్పబడింది. పూర్వం బ్రహ్మచర్యంలోనే వీటికి సంబంధించిన విజ్ఞానాన్ని గురువులు చక్కగా బోధించేవారు. ఇవి మానవ జీవన వికాసానికి ప్రధానమైనవి. ధర్మ మార్గంలో అర్థాన్ని కామాన్ని సాధించి మోక్ష మార్గంలో సాగిపోవడం జీవుని కర్తవ్యంగా మనుచరిత్ర కావ్యంలో ప్రతిపాదించబడింది.

## ప్రవరుడు - ధర్మం :

చతుర్విధ పురుషార్థాలలో మొదటిది ధర్మం. వేదమే ధర్మానికి మూలం. 'ధర్మో రక్షతి రక్షితః' - ధర్మాన్ని రక్షించు, ఆ ధర్మం నిన్ను రక్షిస్తుందని వేదం చెబుతుంది. హిందూ దేశానికి ధర్మక్షేత్రమని పేరు. ధర్మావతారమెత్తి మనుష్యులకు ధర్మప్రవర్తన గూర్చి తెలియచేశాడు శ్రీరామచంద్రుడు. 'రామో విగ్రహవాన్ ధర్మః' అని కీర్తించబడ్డాడు. ధర్మానికి వేదాలు ప్రమాణాలు. ధర్మాధర్మ విచక్షణ వచ్చినపుడు సత్పురుషులు ఆలోచించి తగిన నిర్ణయం చేసి ధర్మ పక్షపాతులై వ్యవహరిస్తారు. ఇటువంటి ప్రామాణికమైన ధర్మాన్ని ఆచరించినవారు ఇహలోకాల్లో కీర్తిని, సుఖాన్ని పొందుతారు. సత్యము, అహింస, ఇంద్రియ నిగ్రహము, అస్తేయము, అపరిగ్రహము, ధృతి, శౌచము, శాంతి, క్షమ, ఓర్పు మొదలగు సుగుణములన్నీ ధర్మమునకు అవయవాలై ఉన్నాయి.

ధర్మం అంటే విధి నిర్వహణ. బ్రహ్మచారికి వేదాధ్యయనము, గురు శుశ్రూష, ఇంద్రియ నిగ్రహము, పెద్దల యందు గౌరవము ప్రధాన ధర్మములు. గృహస్థునకు ఏకపత్నీవ్రతము, తల్లిదండ్రుల సేవ, అతిథి సత్కారము, ధర్మ సంతానము, ఆచార నిర్వహణము, అనాథుల యందు ఆదరణ, బీదలకు సహకారము ప్రధానములు. వానప్రస్థుడు ధర్మ వ్యవహారబద్ధుడై వయోభారాన్ని దృష్టిలో ఉంచుకొని, కర్మలయందు స్వార్థమును వీడి వైర్యాగ్యము కలిగి ధర్మపత్నిని సంతానమున కప్పగించి కామక్రోధాదులను జయించి నిర్లిప్తుడై శేష జీవితమును లోకోద్ధరణకై ధర్మ ప్రబోధనే ఏకైక లక్ష్యంగా ఆత్మ సాక్షాత్కారంతో సన్యసించుట యుక్తమైనది. సంక్షిప్తంగా తను, తన కుటుంబం, సమాజం, రాజ్యం గురించి ఆలోచించడం ధర్మం. తనకోసం తాను చేసేది స్వార్థం. అది అధర్మం.

'అక్కడ పుట్టిన చిగురు కొమ్మైన చేవ'(మను. ప్ర. ఆ. 50) అని చెప్పినట్లు ప్రవరుడు బ్రాహ్మణ శ్రేష్ఠుడు, ధర్మ వీరుడు. అతిథి సేవాపరాయణుడు. గృహస్థే సమాజానికి ఆధారం కాబట్టి అతడు ఉత్పత్తిని పెంచి ధనార్జన చేయాలి, సంతానాన్ని కనాలి, అతిథి అభ్యాగతులను సేవించాలి. గృహస్థు తన ధర్మం తప్పితే సమాజ జీవనం అస్తవ్యస్తం అవుతుంది. ప్రవరుడు ఆదర్శ గృహస్థుడు. ప్రవరుని జీవనం ధర్మబద్ధమైనది. తల్లిదండ్రుల సేవించడం, త్రికాలాలలో అగ్నినారాధించడం, అతిథులను ఆదరించడం, అధ్యయన అధ్యాపనలు చేయడం మొదలగునవి అతని ధర్మనిష్ఠను తెలియజేస్తున్నాయి. ప్రవరుడు మనోనిగ్రహం, వైరాగ్యం, కలవాడు. వరూథిని తన మాటకారితనంతో, అందంతో, ప్రేమతో ప్రవరుడిని వశపర్చుకోవాలని చూస్తుంది. కానీ వరూథిని అగ్నిపరీక్షకి తట్టుకొని ప్రవరుడు నిలబడ్డాడు. ధర్మానికి కట్టుబడి ఉండాలా, ఆకర్షణకు లొంగిపోవాలా అన్న అన్న సందర్భంలో ధర్మానికే కట్టుబడి ఉంటాడు.

ప్రవరుని భార్య సోమిదమ్మ. అంటే సోమయాజి భార్య అని అర్థం. సోమిదమ్మ ఆనాటి గృహిణులకు ప్రతినిధి

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

"వండ నలయదు వేవురు వచ్చిరేని, అన్నపూర్ణకు నుద్దియౌ నతని గృహిణి"(మను. ప్ర. ఆ. 56). ఆమె సాక్షాత్తు అన్నపూర్ణాదేవి వంటిది. సోమిదమ్మ వెయ్యి మంది అతిథులు ఇంటికి వచ్చినా అలిసిపోకుండా వంట చేసి పెడుతుంది. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఏ సమయంలో అతిథి వచ్చినా అన్నం పెట్టేది. అంటే ప్రవరుని ఇంట్లో నిత్యం అన్నదాన సంతర్పణ జరుగుతూ ఉంటుంది. ఇది చాలా గొప్ప ఆచారం. ఆచారాలు ఒక జాతి సంస్కృతికి పట్టుగొమ్మలు. సోమిదమ్మ ఆనాటి గృహిణులకు ప్రతినిధి. అలాంటి సహధర్మచారిణి ఉన్నది కాబట్టే అతని ధర్మదీక్ష నిరంతరాయంగా సాగిపోతున్నది. వరూథిని ఎంతగా మభ్యపెట్టినా ప్రవరుడు లొంగక పోవడా నికి ముఖ్యమైన కారణం ఆమె. సోమిదమ్మ వంటి అనుకూలవతియైన భార్య ఉండబట్టే ప్రవరుడు ఇంద్రియ నిగ్రహాన్ని ఎన్నడూ కోల్పోలేదు. ప్రవరుడు ధర్మమార్గాన్ని వీడకపోవడానికి, అతని వ్యక్తిత్వం ప్రకాశించడానికి సోమిదమ్మే హేతువు.

**ప్రవరుడు - అర్థం :**

'అర్థం', అంటే కర్మ ఫలితం. ధర్మ నిర్వహణ ద్వారా లభించే ఫలితం. అర్థం మనిషి జీవనానికి తప్పనిసరైనది. మనిషిని మాయామోహితుని చేసేది అర్థమే. అర్థార్జన ధర్మం తప్పి ఉంటే అది వినాశనమే. అర్థం ధర్మమార్గంలో సంపాదిస్తూనే తనకు, ఇతరులకు వినియోగపడేలా చూసుకోవాలే కాని, తరతరాలకి దాచడానికి కాదు. అర్థం ఎంత అవసరమో తెలుసుకున్నప్పుడే మనిషికి సుఖం, శాంతం. పరద్రవ్యాపహరణం, మనుష్య ధర్మం కాదు. పరదారాపహరణంతో రావణాసురుడు తన నాశనం తానే తెచ్చుకున్నాడు. పరద్రవ్యం అలాంటి వినాశనకారే. ధనం అనగా కేవలం రత్నరాసులో, బంగారమో లేక డబ్బో కాదు. కొందరికి తపస్సు ధనం. మరికొందరికి జ్ఞానం ధనం. ఇంకొందరికి ఆరోగ్యం ధనం. కొంతమందికి ధర్మం ధనం. మరికొంత మందికి కామం ధనం.

ప్రవరుడు ధన విద్యా సంపదలు గలవాడు. అన్నదాత. అతని మాన్యక్షేత్రాలు చక్కగా పంటల నందిస్తున్నాయి. కాబట్టి పరుల ముందు చేయి చాచాల్సిన అవసరం లేదు. అతని సౌశీల్యాన్ని, కులమును, గుణమును, నియమ నిష్ఠలను చూసి రాజులు అతనికి అగ్రహారములు, భూములు దానముగా ఇవ్వాలని చూసినా అతడు స్వీకరించచేవాడు కాదు. అతని ఇంట పాడికి పంటకు కొదువలేదు. అంతేకాక ప్రవరుడు

> ఆ పురిఁ బాయకుండు మకరాంక శశాంక మనోజ్ఞమూర్తి, భాషాపరశేషభోగి, వివిధాధ్వర నిర్మల ధర్మకర్మ దీక్షాపరతంత్రుఁ, డంబురుహగర్భ కులాభరణం, బనారతాధ్యాపనతత్పరుండు, ప్రవరాఖ్యుఁడలేఖ్య తనువిలాసుఁడై. (మను. ప్ర.ఆ. 51)

ప్రవరుడు గొప్ప వాక్చాతుర్యం, పలురకాల యజ్ఞాలు, పుణ్యకార్యాలు దీక్షగా చేసేవాడు, ఎల్లప్పుడు వేదాధ్యయనం చేయడంలో ఆసక్తి కలవాడని పెద్దన వర్ణించాడు. ఇవన్నీ ప్రవరుడు కలిగివున్న గుణ సంపదలు.

సోమిదమ్మ వంటి అనుకూలవతియైన భార్యను కలిగివుండడం, తల్లిదండ్రులు జీవించి ఉండడం, వారు సంసార భారమును వహించుచుండడం, ప్రవరుడు దానములు చేస్తూ, భోగాలను అనుభవిస్తూ, అతిథిసేవను ఆచరిస్తూ, మంచి శిష్యులను కలిగి సుఖించడం, జపతపాలు, యాగాలు, హోమాలు చేయడం, తద్వారా ఇంద్రియ నిగ్రహం, పరస్త్రీ విముఖత్వం సాధించడం ప్రవరుని సంపద(అర్థాలు)లని చెప్పవచ్చు. ఉపాయం, సాహసంతో ధర్మబద్ధంగా అర్థాన్ని సంపాదించాలి. అధర్మబద్ధంగా సంపాదించిన అర్థం నిరర్థకం అవుతుంది. దాని వల్ల ప్రశాంతత లోపిస్తుంది.

**ప్రవరుడు - కామం :**

కామం గొప్ప పురుషార్థం. గృహస్థాశ్రమంలో మంచి సంతానాన్ని జాతికి అందించడానికి, భార్యాభర్తల మధ్య ఉన్న సంతోషాన్ని, తృప్తిని తెలియజేసే ప్రక్రియ కామం. కామం అనే దానికి రెండర్థాలు. మొదటిది అన్నిటిమీద కావాలనే కోరిక. రెండవ అర్థం స్త్రీ పురుషుల మధ్య

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

ఉండే శరీరక, మానసిక సంబంధం. కనుక, కామం అంటే కేవలం స్త్రీ పురుష శరీర సుఖమనే కాదు. "కామి కాక - మోక్షకామికాదు". కామం, తీరాకే మోక్షం. ధర్మార్థ కామ మోక్షాలు కర్మతోనే ప్రారంభం. కోరిక లేక కర్మ లేదు. కర్మకి కారణం కోరికే. ఒకటి తీరకుండానే మరొకటి మనసులోనో, మతిలోనో ఉంటుంది. కామం అగ్ని వంటిది. అది ఎన్నటికీ చల్లారదు. జ్ఞానులకు అది నిత్య వైరి. కామం మనుష్యులను జ్ఞానం వైపు వెళ్ళనీయదు. ఇంద్రియములు, మనసు, బుద్ధి ఈ కామమునకు నివాసస్థానములు. కామం మనుష్యులను మోహితులుగా చేస్తుంది. ధర్మానికి విరుద్ధం కాని కామమే తృతీయ పురుషార్థం.

'మాతృవత్పరదారాంశ్చ పరద్రవ్యాణి లోష్టవత్' పర స్త్రీలను మాతృమూర్తిగా పరద్రవ్యాన్ని మట్టివలె చూడాలని చెబుతుంది నీతిశాస్త్రం. ప్రవరుడు ఏకపత్నీ వ్రతుడు. మనో నిగ్రహం కలిగినవాడు. పరస్త్రీ పొందు మీసాలపై తేనె లాంటిదని భావించి వరూధినిని తిరస్కరించాడు. ప్రవరుడు తన ఇంట ఆతిథ్యం తీసుకున్న యాత్రికులు తాము చూచి వచ్చిన ప్రదేశాలలోని వింతలు విశేషాలు కంటికి కట్టినట్లుగా చెప్పడం వల్ల వాటిపై ఆసక్తి పెరిగింది. పుణ్యక్షేత్రాలను గూర్చి, నదీనదాలను గూర్చి, హిమాలయ సౌందర్యాలను గూర్చి వర్ణించిన విషయాలు అతని అంతరంగంలో జీర్ణించుకొని పోయాయి. ముఖ్యంగా హిమాలయ దర్శనాభిలాశ మరీ బలోపేతమైంది. ఎలా గైనా ఆ కోరిక తీర్చుకోవాలనే తపన అతనిలో అధికమైంది. బలీయమైన కోర్కె లక్ష్యంవైపు నడిపించింది. ప్రవరుడు సిద్ధునితో 'నెఱకలు గట్టుకొన్న మఱి యేండ్లును బూండ్లును బట్టు'(మను. ప్ర.ఆ.73) మీరు వర్ణిస్తున్న ప్రదేశాలు చూడాలంటే పెక్కు సంవత్సరాలు పడతాయి. మీకిది ఎలా సాధ్యపడిందో దయచేసి సెలవీయండి' అంటాడు. అప్పుడు సిద్ధుడు ఇది పరమ రహస్యం అయినా నీకు చెపుతాను వినమని 'నా వద్ద పాదలేపన మనే దివ్యౌషధము ఒకటున్నది. దాని ప్రభావం వల్ల వాయు వేగంతో సూర్య చంద్రుల సంచారం ఎందాకా ఉంటుందో అందాకా వెళ్ళి రాగలుగుతాను" అంటాడు. ఆ మాట విన్న ప్రవరుడు "కౌతుక భర వ్యగ్రాంత రంగుడై", (మను. ప్ర.ఆ. 77) కుతూహలంతో నిండి తొందరపెడుతున్న మనస్సు గలవాడౌ ఆ లేపనాన్ని తన కనుగ్రహించమని సిద్ధుడిని అభ్యర్థించడం, దానికి సమ్మతించిన సిద్ధుడు ఆ లేపనాన్ని ప్రవరుని కాళ్ళకు పూసి తన దారిన తాను వెళ్ళి పోవడం జరిగింది. ప్రవరుడూ హిమాలయాలను దర్శించాలని సంకల్పించి హిమాలయాల వైపు వెళతాడు. ఈ విధంగా ప్రవరుని కోరికలు ధర్మబద్ధమైనవి.

## ప్రవరుడు - మోక్షం :

పునర్జన్మ రాహిత్యము లేక సంసారచక్రము నుండి విడుదల మోక్షం. జన్మబంధాలనుండి జీవి విడుదల కావడానికి అత్యవసరం. మోక్షమనేది మరణానంతర ఆధ్యాత్మిక భావన కాదు. ప్రాణంతో ఉన్నపుడే తన స్వరూపాన్ని తెలుసుకొని, స్వస్వరూపాను సంధానమవడమే మోక్షం. మోక్షమంటే ముక్తి అనీ, కైవల్యమని అనుకోవచ్చు. కానీ బాధ్యతల భారం నుండి ఎప్పటి కప్పుడు విడుదల పొందుతూ, కోరికల నుండి, ఉపశమనం పొందడాన్నే మోక్షం అని చెప్పవచ్చు. అనేక బంధనాల్లో చిక్కుకున్న జీవుల విముక్తికి ఎవరికి వారే మార్గం వెతుక్కోవాలి. ఆ అన్వేషణకై వ్యక్తి భగవత్తత్వంపై శ్రద్ధతో ప్రయత్నిస్తే ఫలితం హస్తగతం అవుతుంది. పురుషార్థాల్లో ప్రధానాంశం ధర్మం. అర్థ కామాలు ధర్మబద్ధమైనప్పుడే మోక్షమార్గం సులభమౌతుంది.

ధర్మార్థకామాలను సమన్వయిస్తూ మోక్షాన్ని సాధించాలి. మోక్షమంటే మనసును త్యాగం చేయడమే. జీవించి ఉన్నప్పుడే సాధించాల్సినది. మనిషి ముందు జీవన్ముక్తుడు కావాలి. భార్యాభర్తలు తమ బంధనాల నుండి దూరం కావాలి. సంబంధాలను దూరం చేసుకోవాలి. యతి సూక్తంలో ఈ విధంగా చెప్పబడింది. "న కర్మణా నప్రజయా ధనే నత్యాగేనేవ అమృతత్వమానసు"

ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities, Sl. No. : 35

అనగా కర్తవ్యాలను వదిలి పెట్టాలి. సంతానాన్ని, చూట్టూ వున్న పరివారాన్ని త్యజించాలి. ధనం సంపాదించాలనే ఆలోచన వదులుకోవాలి. ఆత్మ ప్రశాంతతో జీవించాలి.

మనస్సులో కోరికల తీవ్రత యొక్క పరాకాష్టయే వరూధిని ప్రవరుని కౌగిలించుకోవడం. అక్కడే ప్రవరునికి జ్ఞానోదయమైంది. తల్లిదండ్రుల బోధలు, గురువులు అనుగ్రహించిన విజ్ఞానం, సమాజం అందించిన సంస్కారం, మానవ విలువల పట్ల తానేర్పరచుకున్న అవగాహన, ధార్మిక చింతన అతనికి కర్తవ్యాన్ని ఉపదేశించాయి. దానితో ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాడు. భగవంతుడిని తలచాడు. ఆమెను నెట్టివేశాడు. అంటే మోహాన్ని భ్రమలనూ మనసు లోతులలో నుండి నెట్టి వేసుకున్నాడు. తనలోని మాలిన్యాన్ని కడిగి వేసుకున్నాడు. 'యజ్ఞ కోటులం బావనులౌటకున్ ఫలము మా కవుగిళ్ళ సుఖించుటే కదా'(మను. ద్వి. ఆ. 54) మీరు చేసే యజ్ఞయాగాదికాల ఫలితం స్వర్గంలో మా కౌగిళ్ళలో సుఖించడమే కదా అని వరూధిని అంటుంది. 'ఆ సుఖమేదో నేనిక్కడే ఇస్తానమ్మ'ని ప్రలోభ పెడుతుంది. అతడు సమ్మతించడు. ఆమె దూషిస్తుంది. చివరగా మోహాన్ని దాచుకోలేక అతడిని కౌగిలిస్తుంది. అది భరించలేని ప్రవరుడు "హా శ్రీహరీ" అంటూ ముఖాన్ని తిప్పుకొని వరూధినిని త్రోసివేసి, అగ్నినారాధించి తన గృహానికి చేరుకుంటాడు. అంతటి నిగ్రహం కలిగిన వాడు కాబట్టే అగ్నిదేవుడు ప్రవరునికి సహాయం చేసాడు.

ధర్మార్థ కామ మోక్షంగా ప్రతి మనిషి తన గృహస్థ జీవితాన్ని నిర్వహించుకుంటూ వుంటేనే సమాజ వ్యవస్థ సురక్షితంగా వుంటుంది. ధర్మాన్ని రక్షించు, ఆ ధర్మం నిన్ను రక్షిస్తుందని సూక్తిని మననున నిలుపుకుని జీవనయానాన్ని సాగించాలి. ఆ ధర్మమే, సత్యమే మానవుని భగవంతునికి దగ్గరగా చేరుస్తుంది. వివాహ సమయంలో కన్యాదాత వరునిచే ధర్మార్థకామాన్ని వదిలి చరించనని ప్రతిజ్ఞ చేయిస్తాడు. గృహస్థాశ్రమంలో భార్యాభర్తలు దేవతారాధన చేసే సందర్భంలో చతుర్విధ పురుషార్థ ఫల సిద్ధర్థ్యం అని సంకల్పం చేసుకుంటారు. 'ధనం మూల మిదమ్ జగత్', 'సుఖస్య మూలం ధర్మం', 'ధర్మస్య మూలం అర్థం', 'అర్థస్య మూలం రాజ్యం'. మనిషి సుఖంగా జీవించడానికి కారణం అతని ధర్మాచరణే. దానధర్మాలు చేయడానికి మూలం అర్థం. అర్థానికి కారణం సమిష్టి కృషి. అర్థానికి మూలం కుటుంబ సభ్యులు కలిసి సమన్వయంతో కృషి చేయడం. ఈ నాలుగు పురుషార్థాల మధ్య సమన్వయం లేకపోతే, అప్పుడు జీవితం మొత్తం గందరగోళంగా ఉంటుంది. కావున మానవునికి ధర్మార్థకామమోక్షాలు అత్యంతావశ్యకమైనవి.

❖ ❖ ❖